# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

## మంచిర్యాల
## కుమ్రం భీం ఆసిఫాబాద్

బుధవారం 18 అక్టోబర్ 2023
WEDNESDAY, OCTOBER 18, 2023

MANCHERIAL
KUMURAM BHEEM ASIFABAD

పేజీలు PAGES : 12







# కన్ను పడితే కబ్జానే!

- కాప్రాలో 61.34 ఎకరాల స్థలం హాంఫట్
- 706 కుటుంబాల గోస పెడుతున్న ప్రేంసాగర్‌రావు
- ప్లాట్లు ఇవ్వకుండా 22 ఏండ్లుగా ఇబ్బందులు
- 50 మంది ఇండ్లు కట్టుకుంటే వాటిని కూల గొట్టిస్తున్న వైనం
- న్యాయం చేయకపోతే ఆత్మహత్య చేసుకుంటామని బాధితుల ప్రెస్‌మీట్

..7లో






ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతున్న ఉద్యోగ్ దళిత బహుజన ప్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు, (ఇన్‌సెట్లో) పీఎస్సార్

''**మంచిర్యాల కాంగ్రెస్** పార్టీ అభ్యర్థి ప్రేమ్‌సాగర్‌రావు (పీఎస్ఆర్) మా 61.34 ఎకరాల భూమిని కబ్జా చేసిండు. 1982 నుంచి ఆ ప్లాట్లను కొనుక్కుంటూ వచ్చాం. 2002లో ఈయన కన్ను పడి కబ్జా చేసిండు. అప్పటి నుంచి వేధింపులకు గురి చేస్తున్నడు. హైకోర్టు కూడా ఆ భూములు మావే అని తేల్చి చెప్పింది. దీంతో 50 మంది వరకు ధైర్యం చేసి మా ప్లాట్లలో ఇండ్లు కట్టుకున్నం. కానీ.. రెండేళ్లుగా కట్టుకున్న ఇండ్లను కూల్చేస్తున్నడు. 20 మంది గుండాలు నిత్యం అక్కడే ఉంటున్నరు. పోయినోళ్ల మీద దాడులు చేస్తున్నరు.'' అని ఉద్యోగ్ దళిత బహుజన ప్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు వాపోయారు. ప్రేమ్‌సాగర్‌రావు తమ భూములను కబ్జా చేసి, వేధింపులకు పాల్పడుతున్నారంటూ హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ప్రెస్‌మీట్ పెట్టి తమ బాధను చెప్పుకున్నరు.

- మంచిర్యాల, అక్టోబర్ 17(నమస్తే తెలంగాణ ప్రతినిధి)






## కట్టెల పొయ్యే దిక్కయ్యింది

తాండూర్, అక్టోబర్ 17 : కేంద్ర సర్కారోళ్లు గ్యాస్ ధర మస్తు పెంచిన్రు. మొసమర్రకుంట చేసిన్రు. మాలాంటోళ్లు సిలిండర్ కొనుక్కోకుంట చేసిన్రు. ప్రధాని మోదీ కట్టెల పొయ్యినే దిక్కు చేసిండు. ఇలాంటి దిక్కుమాలిన ప్రభుత్వాన్ని ఎప్పుడూ సూడలేదు. గిట్ల ధరలు పెంచుకుంట పోతే మేం బతుకుడెట్లా.. బీజేపీ ప్రభుత్వానికి మా ఉసురు తప్పక తగులుతుంది. కేసీఆర్ సారు మా గోస విన్నడు.. మ్యానిఫెస్టోలో రూ.400లకే వంట గ్యాస్ సిలిండర్ ఇస్తనని చెప్పిండు. సార్ మాట అన్నడంటే తప్పేటోడు కాదు. ఎట్లయిన కేసీఆర్ సారే గెలుస్తడు. గ్యాస్ బండ ధరలు తగ్గుతయి. ఇప్పటి దాకా కట్టెలపొయ్యి మీద వంట చేసుకుంటున్నం. ఇగ మళ్లా గ్యాస్‌నే వాడుతం. సీఎం కేసీఆర్ సార్ ఆడబిడ్డలకు న్యాయం చేస్తడు. అందుకే ఆయన వెంటే నడుస్తం.

- ముదాం దేవకి, వ్యవసాయ కూలీ, చౌటపల్లి, తాండూర్

# ₹400

## గ్యాస్ సిలిండర్ ధర తగ్గింపు ప్రకటనపై హర్షాతిరేకాలు

- అర్హులైన నిరు పేదలకు బీఆర్ఎస్ బంపర్ బొనాంజా
- మ్యానిఫెస్టోలో పేర్కొనడంపై పేదలు, సామాన్యుల సంతోషం

-2లో..

''**అంతర్జాతీయ విపణిలో** ముడిచమురు ధరలు తగ్గినా.. కేంద్రం పట్టించుకోకుండా అడ్డగోలుగా వంట గ్యాస్ ధర పెంచుతోంది. ఫలితంగా కట్టెల పొయ్యి పెట్టుకునే పరిస్థితి దాపురించింది. దీన్ని దృష్టిలో పెట్టుకొని అర్హులైన కుటుంబాలకు, అక్రిడేటెడ్ జర్నలిస్టులకు ఒక్కో వంటగ్యాస్ సిలిండర్ రూ.400లకే ఇవ్వాలని నిర్ణయించాం.'' అని తాజాగా హుస్నాబాద్‌లో జరిగిన బహిరంగ సభలో సీఎం కేసీఆర్ ఉద్ఘాటించారు..! పదేండ్ల క్రితం రూ.400 ఉన్న సిలిండర్‌ను కేంద్రం క్రమంగా పెంచుతూ దాదాపు రూ.1100 చేసింది. సామాన్యులు గ్యాస్ కొనుగోలు ఆపేసి, కట్టెల పొయ్యి వాడడం మొదలు పెట్టారు. పేదల బాధలు గుర్తించిన సీఎం కేసీఆర్ భారం తగ్గించడానికి గ్యాస్ ధరను రూ.400 ఇస్తామని మ్యానిఫెస్టోలో పేర్కొన్నారు. దీంతో పేదలు, సామాన్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ సర్కారు పేదల పక్షాన నిలుస్తోందని, గులాబీ పార్టీతోనే న్యాయం జరుగుతోందని పేదలు భావిస్తున్నారు.

- మంచిర్యాల, అక్టోబర్ 17(నమస్తే తెలంగాణ ప్రతినిధి)



రామకృష్ణాపూర్: మన చెన్నూర్ ఆప్ ఆవిష్కరిస్తున్న విప్ సుమన్, ఎంపీ



దండేపల్లి : మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దివాకర్ రావు

# ప్రచార హోరు

బీజేపీ, బీఎస్పీల నుంచి భారీగా చేరికలు

## నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థుల విస్తృత ప్రచారం

..8లో

**ఎన్నికలు సమీపిస్తున్న** నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులు నిత్యం సమావేశాలు, సభలు నిర్వహిస్తూ జోరుగా ప్రచారం చేస్తున్నారు. పల్లెలు.. పట్టణాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. సర్కారు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. మంగళవారం మంచిర్యాల, దండేపల్లి మండలం నెల్కివెంకటాపూర్, రెబ్బెన్‌పల్లిలో ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. క్యాతన్‌పల్లిలో నిర్వహించిన బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ సమావేశంలోవిప్ సుమన్ పలు అంశాలు దిశానిర్దేశం చేశారు. బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పార్టీలో చేరగా, విప్ బాల్క సుమన్, ఎంపీ వెంకటేశ్ నేతకాని వారికి గులాబీ కండువాలు కప్పారు. కాగజ్‌నగర్‌లో బీఎస్పీ నుంచి వెయ్యి మంది చేరగా.. ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, ఆసిఫాబాద్‌లో పలువురు బీజేపీ నేతలు చేరగా.. జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు పార్టీలోకి ఆహ్వానించారు.



ఆసిఫాబాద్ : గాదిగూడ మండలంలోని వీహెచ్‌పీఎస్ నాయకులకు బీఆర్ఎస్ కండువా కప్పుతున్న జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు



కాగజ్‌నగర్ : బీఎస్పీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే కోనప్ప